**కథ**



పాతూరి అన్నపూర్ణ

***"ఈ మధ్య నీలోనూ మార్పొచ్చింది కల్యాణీ" చిన్నగానే అయినా స్పష్టంగా అంది కమలమ్మ.***

***"నేనూ మనిషినే! ఎన్ని రోజులని భరించమంటారు? అసలు నా తప్పు లేందే నన్నంటే పడి ఉండేది లేదు! అంటే గింటే మీ కొడుకును నేరుగా అడగడం నేర్చుకోండి. నా దగ్గర మటుకు అడ్డమైన మాటలు మాట్లాడితే ఊర్కొనేది లేదు" ఖచ్చితంగా కుండ బద్దలు కొట్టేసినట్లుగా మాట్లాడింది కల్యాణి.***

"అవునమ్మా! నాదే తప్పు. నా కొడుకు మంచివాడు కాకపోయినా నా కోడలు బంగారం లాంటి పిల్ల, కన్నకూతుళ్ళకన్నా ఎక్కువగా చూసుకుంటుంది! అని అందరితో చెప్పుకున్నందుకు ఇలా చెప్పుతో కొట్టించుకోవాల్సి వస్తుందనుకోలేదు. నువ్వూ నా కొడుక్కు జోడీగా మారిపోతావని నేను కలలో కూడా అనుకోలేదు. అందుకే అన్నాను నీలోనూ మార్పు వచ్చిందని. తప్పా?" అన్నది కమలమ్మ ఆవేశంగా.

"వస్తుందండీ! రాకుండా ఎలా ఉంటుంది? ఇరవై ఏళ్ళ నుండీ ఈ ఇంటిల్లిపాదికీ చాకిరీ చేసి చేసి నా ఒళ్ళు హూనమయిపోయింది. నా సుఖం కూడా చూసుకోకుండా నా రక్తం అంతా ఈ ఇంటికే ధారపోశాను. అయినదానికీ, కానిదానికీ నానా మాటలు అంటుంటే ఇక పడి ఉండాల్సిన అవసరం నాకులేదు" అంది కల్యాణి చేతులు తిప్పుకుంటూ.

అమ్మ, నాయనమ్మల వాగ్యుద్ధాన్ని. చెవులారా వింటున్న మురళి వాళ్ళున్న గదిలోకి వచ్చాడు. "ఏంటమ్మా! నువ్వు కూడా సరిపోయావు. నాన్నమ్మ అంటే పెద్దావిడ, ఏదో చాదస్తంతో మాట్లాడిందే అనుకో! సర్దుకుపోకూడదా?" అన్నాడు.

"నీక్కూడా నేను చులకనయిపోయా నట్రా? కరెంటు బిల్లు కట్టి రమ్మని మీ నాన్న మీ తాతను బజారుకు పంపితే దానికి మీ నాయనమ్మ తెగ బాధపడిపోతున్నది. నేనే పంపించినట్లు నన్ను ఆడిపోసుకుంటుందే కానీ కొడుకు దగ్గర ఏం మాట్లాడలేదు. ఆయన్ని అడగనూ లేదు. పెద్దాయన! ఎండలో వెళ్ళాడు అంటూ మీ తాత గురించి బాధ పడిపోతున్నది. అయినా ఇంట్లో ఊరికే కూర్చుంటే తిన్నది కూడా అరగదని తెలుసుకోదు" అంది కల్యాణి మురళితో.

"అంతగా అరగకపోవడానికి మేమేమన్నా ఏనుగు తిండి తింటున్నామా ఏం?" అంది కమలమ్మ కళ్ళు తుడుచుకుంటూ.

అప్పుడే స్నానంచేసి వస్తున్న రామ్మూర్తి భార్య కళ్ళు తుడుచుకోవడం, కోడలు అత్తగార్ని మిర్రిమిర్రి చూస్తుండటం గమనించాడు.

"ఏంటమ్మా! కల్యాణీ! మళ్ళీ ఇద్దరూ గొడవ పడ్డారా? అన్నాడు! ఆయన.

"ఆ! అంతకన్నా నాకు పనేం ఉందండీ? మిమ్మల్నిద్దర్నీ ఆడిపోసుకోవడం తప్ప" అన్నది కల్యాణి ఈసడింపుగా. ఇంకా మాట్లాడి తన పెద్దరికాన్ని చిన్నబుచ్చుకోవడం ఇష్టంలేని రామ్మూర్తి అక్కడ్నించి వెళ్ళిపోయాడు.

తాతను చూస్తే జాలి వేసింది మురళికి.

ఫారెస్టాఫీసర్‌గా పనిచేసిన రామ్మూర్తి, ఇంట్లోని పరిస్థితులకు పిల్లిలా మారిపోయాడు. అంతా టైం! అనుకున్నాడు సానుభూతిగా మురళి.

** ** **

"ఏవండీ మీ అమ్మ నన్ను బ్రతకనిచ్చేటట్లు లేదు. ఎప్పుడూ ఏదో ఒకటి అంటూ హింస పెడుతున్నది" అంటూ అన్నం ముందు కూర్చున్న ఆనందుతో చెప్పసాగింది కల్యాణి.

"ఎప్పుడూ ఉండే దరిద్రపు గొడవేకదా! నీ సోది ఆపి సాంబారు వడ్డించు" అన్నాడు ఆనందు.

"అది కాదండీ నిన్న మీరు మామగారిని కరెంటు బిల్లు కట్టిరమ్మని పంపారు కదా. పెద్దాయన్ని మనం కాల్చుకుతింటున్నామంట! అక్కడికీ, ఇక్కడికీ నౌకర్లా పంపుతున్నామంట అత్తగారు తెగ బాధపడిపోతున్నారు" అంటూ ఒకటికి రెండు అంటించి మరీ చెప్పింది.

అసలే కోతి, అది కల్లు తాగింది అన్నట్లుగా ఈ మాటలకు ఆనందుకు పీకలదాకా కోపం ముంచుకొచ్చింది.


ఏదీ! ఆ ముసలాయన్ని ఇట్రమ్మను అంటూ అరుపులు మొదలెట్టాడు.

గూట్లో గువ్వల్లా కూర్చున్న కమలమ్మ, రామ్మూర్తి ఈ అరుపులకు వణికిపోయారు. మళ్ళీ ఏ అనర్థం ముంచుకొచ్చిందో ఏ వస్తువులకు మూడిందో అనుకుంటూ తల్లడిల్లిపోయారు.

"నాన్నా, నాన్నా! ఇట్రండి!' అంటూ అరిచాడు ఆనందు. డైనింగ్ టేబిల్ దగ్గర్నించే.

"ఏంట్రా పిలిచావు?" అంటూ రామ్మూర్తి, ఆయన వెనకాలే కమలమ్మ కొడుకు ముందుకు వెళ్ళారు.

"ఏంటి? నిన్ను కరెంటు బిల్లు కట్టమని పంపడం తప్పా? అందరూ తినికూర్చుంటే పనులెలా జరుగుతాయి. ఇక్కడ మీరు ఇమడలేకపోతే



విడిగా కాపురం పోయి ఉండండి. అంతేకానీ నా ఇంట్లో ఉంటూ నన్ను కానీ, కల్యాణిని కానీ ఒక్కమాట అన్నా ఊర్కోనేది లేదు" అన్నాడు కఠినంగా ఆనందు.

"అదికాదు ఆనందూ! మీ నాన్న పెద్దవారయిపోయారుకదా. రోడ్ల మీద రద్దీలో వెళ్ళలేరని నేనే అడిగాను ఏమ్మా కల్యాణీ ఆయన్ని పంపకపోతే ఏం అని" అన్నది భర్తను అంతంత మాటలు అంటుంటే భరించలేక కమలమ్మ.

"ఓహో! ఈ గొడవకంతా కారణం నువ్వన్న మాట. నాకు బయట పనులు, ఇంట్లో పనులు అన్నీ చేసే తీరిక లేదు. పొద్దున్న ఆఫీసుకువెళ్తే క్షణం తీరిక ఉండడం లేదు. ఇక పిల్లలకి చదువులతోనే సరిపోతుంది. కల్యాణికి వంట, వార్పులతో సరిపోతున్నది. ఇక మిగిలింది మీ ఇద్దరే కదా. ఏదో ఒక పని చెయ్యకపోతే ఎట్లా. ఇంక మీద ఈ వంకర టింకర మాటలు మాట్లాడ మాకు" అంటూ కంచంలో చెయ్యి కడుక్కుని లేచి వెళ్ళాడు ఆనందు.

"అడ్డాలనాడు బిడ్డలు కానీ గడ్డాలనాడు కాదు! అన్నారు అందుకే!" పద అన్నాడు రామ్మూర్తి కమలమ్మతో.

ఈ ఇంట్లో జీతం బత్తెం లేని పని మనుషులుగా మారిపోయాం అనుకుంటూ అక్కడ్నించి కదిలింది కమలమ్మ.

బెత్తెడు నాలిక కాపురాలలో కలహాలు రేపి ఉమ్మడి కుటుంబాలను కూడా కూల్చేయగలదు. అందుకే మనిషి నాలికను అదుపులో పెట్టుకోవాలి అంటారు.

** ** **

పొద్దున్న లేచిన దగ్గర్నించి రాత్రి పడుకునేంతవరకు ఆ ఇంట్లో పనితోనే సరిపోతుంది. అన్నీ చేసినా ఏం చెయ్యనట్లు సాధింపులు. ఒక్క వంట పని తప్ప ఇంటిపనంతా కమలమ్మే చేస్తుంది. మొక్కలకి నీళ్ళు పెట్టడం. ఆరిన గుడ్డలన్నీ మడతలెయ్యడం లాంటి పనులు కూడా పిల్లలు అందుకోరు. అదేమంటే మాకు స్టడీస్‌కే టైం చాలడం లేదు అంటారు.

ఆ వంట కూడా కల్యాణి చేయడానికి కారణం ఇప్పటి కాలంలో చేసే ఫ్రైడ్ రైసులు, బిరియానీలు. ఇంకా ఏవో కొత్త రకాలు తనకి చెయ్యడం రాదు కాబట్టి కల్యాణి వంటపనిలో మటుకు కమలమ్మను రానీయదు.

ఆరోజు ఆదివారం కావడం మూలాన అందరూ ఇంట్లోనే ఉన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటయినా భోజనాలకి ఎవరూ లేవలేదు. రామ్మూర్తికి ఆకలితో నీరసం వస్తున్నది. కాలు గాలిన పిల్లిలా వంట గదిలోకి, బయటికి తిరుగుతున్నాడు రామ్మూర్తి. కల్యాణి టి.వి.లో వచ్చే సినిమాలో లీనమయిపోయింది. ఆనందు ఏవో ఆఫీసు పేపర్లు ముందేసుకుని కూర్చున్నాడు. మనవరాలు రవళి తన స్నేహితురాలు వస్తే మాట్లాడుతున్నది. మురళి పరీక్షలకని పుస్తకాలతో కుస్తీ పడుతున్నాడు.

"రండి మీకన్నం పెడతాను" అంటూ లేచింది కమలమ్మ రామ్మూర్తి పడే బాధను చూసి ఊర్కోలేక.

ఆ మాటలకు చివుక్కున తల తిప్పి, "ఎందుకండీ? అంత తొందర అన్నం తినడానికి! పొద్దున తిన్న టిఫిను అప్పుడే అరిగిపోయిందా?" అన్నది కల్యాణి వెక్కిరింతగా.

"ఆయన ఎంత తిన్నాడు కల్యాణీ! రెండు ఇడ్లీలేగా! అయినా ఇప్పుడు నిన్ను వచ్చి పెట్టమన లేదు గదా! నేను పెడతాలే! నువ్వు సినిమా చూడు" అన్నది కమలమ్మ.

ఒక్కొక్కళ్ళకి ఒక్కోసారి అంటూ విడివిడిగా భోజనాలు మొదలెడితే పదార్థాలు కలిసిరావు. ఆయన్ని కాస్త ఆగమనండి. అందరికీ ఒకే సారి పెట్టచ్చు! అన్నది కల్యాణి.

బయట వరండాలో కూర్చున్న ఆనందు ఇదంతా వింటూ కూడా రాయిలా కూర్చుని తన పని తాను చేసుకుపోతున్నాడు.


"దేవుడా! నా బాధ చెప్పుకోనేందుకు కూడా ఎవ్వరూ లేరు! ఒక్క కొడుకని ఎంత అల్లారుముద్దుగా పెంచాను. ఈరోజు ఇంట్లో స్వతంత్రంగా అన్నం తినే హక్కు కూడా మాకు లేదు. వాళ్ళు పెడితేనే తినాలి. ఇంతకంటె నాలుగిళ్ళలో అడుక్కుని తింటే ఆనందంగా ఉంటుందేమో" అనుకున్నది కమలమ్మ కళ్ళలోంచి ఉబుకుతున్న కన్నీళ్ళను బలవంతంగా అదిమి పెడుతూ.

నాకొచ్చే పెన్షన్ డబ్బులు తీసుకుంటూ కూడా మమ్మల్ని ఈ వయసులో ఇలా చూస్తున్నారే! దీనిక్కారణం మాకు వీళ్ళు తప్ప ఎవరూ దిక్కులేరనే ధైర్యంతోనే కదా! అనుకున్నాడు రామ్మూర్తి.

** ** **

కాలచక్రంలో మరో నాలుగేళ్ళు గడచిపోయాయి. ఈ నాలుగేళ్ళలో ఆ ఇంట్లోని మనుషుల్లో పెద్ద మార్పేమీ రాలేదు. కల్యాణికి అత్తగారిని, మామగారిని ఆడిపోసుకోవడం ఇంకొంచెం ఎక్కువైంది తప్ప.

వచ్చిన మార్పల్లా మురళిలోనే. పి.జి. చేసిన మురళికి బాంకులో ఆఫీసర్‌గా ఉద్యోగం వచ్చింది. వయసుకు తగ్గ విచక్షణా జ్ఞానంతో, వ్యక్తిత్వ వికాసం ఉన్న మనిషిగా ఎదిగాడు.



మురళి ఉద్యోగంలో జాయిన్ అవడానికి ఆరోజు రాత్రి బయలుదేరుతున్నాడు. నాగపూర్‌లో బ్రాంచికి వేశారు మురళిని. చాలాదూరం వెళ్తున్నాడు. మనవడి ప్రయాణవార్త విన్నప్పట్నించి రామ్మూర్తికి, కమలమ్మకి కాళ్ళాడడం లేదు. కదిలిస్తే ఏడ్చే కడవల్లా ఉన్నాయి వారి మనసులు. మురళిని గుండెలమీద పెట్టుకొని పెంచారు వాళ్ళు. ఇన్నాళ్ళూ కొడుకూ, కోడలు ఎన్ని మాటలు అంటున్నా ఆ ఇంట్లో ఇంకా ఉండగలుగుతున్నారు అంటే మురళి చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయతల వల్లనే.

ఆనందు ఉద్యోగం కాలం పూర్తి అయి పదవీ విరమణ చేశాడు. రవళి ఇంజనీరింగు రెండో సంవత్సరం చదువుతున్నది.

మురళి ఉద్యోగంలో జాయిన్ అవడానికి ఆరోజు రాత్రి బయలుదేరుతున్నాడు. నాగపూర్‌లో బ్రాంచికి వేశారు మురళిని. చాలాదూరం వెళ్తున్నాడు. మనవడి ప్రయాణవార్త విన్నప్పట్నించి రామ్మూర్తికి, కమలమ్మకి కాళ్ళాడడం లేదు. కదిలిస్తే ఏడ్చే కడవల్లా ఉన్నాయి వారి మనసులు. మురళిని గుండెల మీద పెట్టుకొని పెంచారు వాళ్ళు. ఇన్నాళ్ళూ కొడుకూ, కోడలు ఎన్ని మాటలు అంటున్నా ఆ ఇంట్లో ఇంకా ఉండగలుగుతున్నారు అంటే మురళి చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయతల వల్లనే.

"తాతా! అన్నం తిన్నావా? నానమ్మా! ఒంట్లో బాగాలేదా? అట్లా ఉన్నావేం?" అంటూ అడుగుతాడు వాళ్ళని. వాళ్ళకేదైనా మందో, మాకో కావలసి వస్తే తెచ్చి ఇచ్చేవాడు. అమ్మా, నాన్న మాటల సూదులతో వాళ్ళని గాయపరుస్తుంటే తల్లికీ, తండ్రికీ అది తప్పని చెప్పే ధైర్యంలేక వాళ్ళు చూడకుండా పెద్దవాళ్ళిద్దరినీ ఓదార్చేవాడు. ఏ పండో, బిస్కట్లో తెచ్చి అమ్మ చూడకుండా వాళ్ళ చేతుల్లో పెడుతూ ఉండేవాడు. ఇంతగా ప్రేమ పంచుతున్న మురళి దూరం అవుతుంటే ఆ ముసలి హృదయాలు తట్టుకోలేకపోతున్నాయి. వాళ్ళ ప్రాణాలు మురళి తన కూడా తీసుకెళ్తున్నట్లు బాధపడిపోతున్నారు.

రాత్రి పదిగంటలకు మురళి ప్రయాణం. సూట్‌కేసు సర్దుకుంటున్న మురళికి కల్యాణి బట్టలు సర్ది అందిస్తున్నది. ఆనందు కొడుకుతో మాట్లాడటానికి వచ్చి అక్కడే కూర్చున్నాడు.

"ఆ! ఏరా మురళీ! జాయిన్ అయిన తర్వాత మళ్ళీ ఎప్పుడు వస్తావు?" అని అడిగాడు ఆనందు.

"మిమ్మల్ని ఇప్పట్లాగే ప్రేమగా, అభిమానంగా చూసుకోవాలంటే ఈ జన్మలో నాకు పెళ్ళి కాకూడదు. అందుకే ఇలా నిర్ణయించుకున్నా" అన్నాడు మురళి తల్లిదండ్రుల వంక చూస్తూ!

అనుకోని ఈ మాటలతో దిమ్మెరపోయిన కల్యాణి సిగ్గుతో, అవమానంతో తల వాల్చుకున్నది. ఆమె మొహంలో నెత్తురు చుక్క లేకుండా పోయింది. తల్లికీ, తండ్రికీ మొహం చూపించలేని ఆనందు అక్కడ్నించి లేచి బయటకు వెళ్ళిపోయాడు.



"ఇప్పుడల్లా రాను నాన్నా!" అన్నాడు మురళి.

"అదేంట్రా! నిన్ను అల్లుడిగా చేసుకోవాలని మంచి మంచి సంబంధాలు వస్తున్నాయి కదా. మిగతా విషయాలన్నీ మేము చూసి సెటిల్ చేసినా పిల్లను చూసుకునేందుకు అయినా నువ్వు రావాలి కదా! అందుకే అక్కడ ఉద్యోగంలో చేరాక కొన్ని రోజులకి అన్నీ చూసుకొని ఒకసారి వచ్చి వెళ్ళు" అన్నాడు ఆనందు కొడుకుతో.

"సారీ నాన్నా! నేనసలు పెళ్ళే చేసుకోదల్చుకోలేదు" అన్నాడు మురళి స్థిరమైన కంఠంతో.

అంతే! ఒక్కసారిగా కరెంట్ షాక్ కొట్టినట్లుగా చూశారు మురళి వైపు ఆనందు, కల్యాణి.

"ఏరా? నీకేమైనా ఇంకా పెళ్ళి వయసు రాలేదని అనుకుంటున్నావా? లేక ఏదైనా వేరే వ్యవహారామా? అట్లాంటిది ఏదైనా ఉంటే చెప్పు!" అన్నాడు ఆనందు కంగారుగా.

"అదేంకాదు నాన్నా! నాకసలు పెళ్ళి చేసుకోవాలని లేదు. ఇంకెప్పుడూ ఆ ప్రసక్తి నా దగ్గర తీసుకొని రావద్దు అన్నాడు" స్థిరంగా మురళి.

మురళి మాటలు వింటున్న రామ్మూర్తికి, కమలమ్మకి మనసంతా కలచేసినట్లయింది. "అదేంటయ్యా! ఎందుకట్లా అంటున్నావు?" అంటూ మురళి చేతులు పట్టుకొని అడిగింది కమలమ్మ మనవడ్ని.

"అదంతే! నానమ్మా! నాకు పెళ్ళంటేనే ఇష్టంలేదు" అన్నాడు మురళి.

"ఏరా మురళీ! నీకేమయినా పిచ్చి పట్టిందా? మా తమ్ముడి కూతుర్ని నీకు ఇవ్వాలని వాళ్ళు అనుకుంటున్నారు. నాకు మీ నాన్నకి కూడా సుగంధిని కోడలిగా చేసుకోవాలని ఉంది. రేపు వాళ్ళు వచ్చి అడిగితే ఏ మొహం పెట్టుకొని చెప్పమంటావు?" అంది కల్యాణి కోపంగా.

"అమ్మా! రేపు నా పెళ్ళాం కూడా నిన్ను, నాన్నని చులకనగా చూసి, తిండి కూడా పెట్టకుండా, పనివాళ్ళకన్నా హీనంగా చూస్తే నేను తట్టుకోలేను. ఈ రోజు మీరు తాతను, నానమ్మని ఎలా చూస్తున్నారో నాకు తెలుసు. వాళ్ళ హృదయాలు ఒక్కరోజైనా ఏడ్వకుండా ఉన్నాయా? వాళ్ళ కళ్ళల్లో సంతోషం అన్నది చూసి ఎన్ని రోజులయింది? నా భార్య కూడా నన్ను బలవంతంగా తన మాటల ప్రభావంతో మార్చేసిందంటే ఈరోజు నాన్న ప్రవర్తిస్తున్నట్లే నేను కూడా నిన్ను నాన్నను పురుగులకన్నా హీనంగా చూస్తానేమో? ఇవన్నీ ఆలోచిస్తుంటే నాకు ఈ జీవితం మీద, పెళ్ళి మీద కూడా విరక్తి కలుగుతున్నది. నాకు మీరంటే చాలా గౌరవం. నేను మిమ్మల్ని ఇప్పట్లాగే ప్రేమగా, అభిమానంగా చూసుకోవాలంటే ఈ జన్మలో నాకు పెళ్ళి కాకూడదు. అందుకే ఇలా నిర్ణయించుకున్నా" అన్నాడు మురళి తల్లిదండ్రుల వంక చూస్తూ!

అనుకోని ఈ మాటలతో దిమ్మెరపోయిన కల్యాణి సిగ్గుతో, అవమానంతో తల వాల్చుకున్నది. ఆమె మొహంలో నెత్తురు చుక్క లేకుండా పోయింది. తల్లికీ, తండ్రికీ మొహం చూపించలేని ఆనందు అక్కడ్నించి లేచి బయటకు వెళ్ళిపోయాడు.

కమలమ్మకీ, రామ్మూర్తికీ గుండెల్లోని బాధ అంతా కళ్ళ వెంట కన్నీరుగా జారిపడింది.

** ** **

చిన్నప్పుడు తనని, రవళిని కూర్చోబెట్టుకుని కథలు చెప్పేది నానమ్మ. కథ అయిపోగానే "ఇక కథ కంచికెళ్ళింది, మనం ఇంటికెళ్ళాలి" అంటూ ముగించి నిద్ర పుచ్చేది. ఇప్పుడు కూడా తను వేసిన ప్లాన్ ఫలించి ఈ ఇంట్లో జరుగుతున్న ఈ కథ ముగిసిపోదు. అమ్మ, నాన్నలలో మార్పు వచ్చి తాతను, నానమ్మను ప్రేమగా చూసుకుంటారని తను మళ్ళీ ఇంటికి వచ్చేసరికి అందరిలో మార్పు వస్తుందనే గట్టి నమ్మకంతో ఇంట్లో వాళ్ళందరికీ వీడ్కోలు చెప్పి నాగపూర్ బయలుదేరాడు మురళి. •


ఉచితం ఉచితం ఉచితం

**అద్భుతమైన ప్రసిద్ధిగాంచిన ఉంగరం**

దీనిని ధరించినా లేక దగ్గర పెట్టుకున్నా మనస్సుకు నచ్చిన స్త్రీ/పురుషుని వశం చేసుకోవచ్చును. ఎవరి పేరును తలచినను రాతిలాంటి మనస్సున్న హృదయాన్ని సైతం కరిగించి మీ అడుగుజాడల పై వెనువెంటనే వస్తూ మీ చెంతకు రావడం జరుగుతుంది. మీ కోరికపై నడుచుకుంటారు. వ్యాపారంలో లాభం, గొడవుల్లో గెలువు, సంతాన ప్రాప్తి పరీక్షలయందు ఉత్తీర్ణత కలుగు తుంది. ఉన్నత పదవులు పొందుతారు, రాత్రికిరాత్రే శ్రీమంతులవుతారు. ఇష్టమైన వారితో వివాహం జరుగు తుంది. ఇంట్లో గొడవులు, పిశాచాల పీడ, రోగాలు, దుఃఖము, అప్పుల నుండి విముక్తి కలుగుతుంది. లాటరీ మరియు జూదమందు గెలువు లభిస్తుంది. దుష్ట శక్తులు శాంతిస్తాయి మీ చుట్టూ ఆనందమే ఆనందము. మీరు మీ యొక్క రాశిపేరు, పుట్టిన తేదీ వివరాలు తప్పనిసరిగా వ్రాసి పంపండి. ప్రత్యేక ప్రతిష్ఠా కార్యక్రమాలలో ఉచితంగా కూడా ఇవ్వబడును.

మీ చిరునామాను ఇంగ్లీషులోనే వ్రాసి పంపండి.

**Jeevan Jyoti Kendra(B)**
**P.O. Haur-721131.**